ప్రజాశక్తి

ఆదివారం 28 ఏప్రిల్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ప్రచారంలో బూచేపల్లి

అన్ని విధాలా అండగా ఉంటా..

- మీ సేవకుడిని..ఆదరించండి..
- వైసిపి దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

ప్రజాశక్తి-దర్శి

'నేను ఎప్పటికీ మీ సేవకుడిగా ఉంటా.. వచ్చే ఎన్నికల్లో నన్ను ఆదరించండి..' అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. పదవి ఉన్నా, లేకపోయినా కూడా అన్ని విధాలా అండగా ఉంటూ వైఎస్ఆర్, జగన్‌మోహన్ రెడ్డి అభిమానులుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. శనివారం తాళ్లూరు మండలం, ఇట్లా పురం పంచాయతీలోని రమణాలవారిపాలెం, మాధవరం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి మాట్లాడుతూ తాను, తమ కుటుంబం ఎప్పుడూ ప్రజల కోసమే పనిచేశామని, గత 20 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. అందరికీ సమన్యాయం జరగాలంటే వచ్చే ఎన్నికల్లో తనకు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. తాను ▶ 2లో

ఉధృతం కానున్న ప్రచారం

- 30న సిఎం జగన్, లోకేష్, బాలకృష్ణ రాక
- జిల్లాలో ఎన్నికల ప్రచారం వేగవంతానికి అభ్యర్థుల సన్నాహాలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

నోటిఫికేషన్ విడుదలకు ముందే జిల్లాలో సిఎం జగన్, మాజీ సిఎం చంద్రబాబు ఎన్నికల ప్రచారం చేసి వెళ్లారు. సభలు నిర్వహించారు. ముఖ్యనేతల రాకతో జిల్లాలోనూ రాజకీయవేడి రెండు పార్టీల నడుమ పెరిగింది. చంద్రబాబు మార్కాపురంలో జరిగిన సభలో పాల్గొన్నారు. సిఎం జగన్ కొండపి, కనిగిరి, మార్కాపురం, దర్శి నియోజకవర్గాల్లో బస్సు యాత్ర చేపట్టారు. సభలు నిర్వహించారు. తర్వాత నోటిఫికేషన్ విడుదలతో అభ్యర్థులు నామినేషన్లపై దృష్టి సారించారు. ఆ ఘట్టం కూడా ముగిసింది. ఇప్పుడు అందరూ ప్రచారంలోకి దిగారు. గెలుపే లక్ష్యంగా వ్యూహాలు పన్నుతున్నారు. ఉదయం, సాయంత్రం వార్డుల్లో తిరుగుతున్నారు. వివిధ రూపాల్లో అభ్యర్థులతో పాటు వారి కుటుంబీకులు ప్రచారం చేస్తున్నారు. ఇక రెండోదశ ప్రచారంలో భాగంగా పార్టీల అగ్రనేతలు జిల్లాకు రానున్నారు. ఈ నెల 30న సిఎం జగన్ టంగుటూరులో జరిగే ఎన్నికల సభలో పాల్గొంటారు. మంత్రి ఆదిమూలపు సురేష్ వైపాలెం నుంచి ఇక్కడకు వచ్చిన సంగతి తెలిసిందే.. కొండపి నియోజకవర్గం వరుసగా రెండు సార్లు తెలుగుదేశం గెలుచుకుంది. ఈ సారి సిఎం జగన్ ఇక్కడ మంత్రినే బరిలోకి దింపి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అందుకే కొండపి నియోజకవర్గ పరిధిలోని టంగుటూరులో ప్రచారం నిర్వహించనున్నారు. గత ఎన్నికల్లోనూ ఆయన టంగుటూరులో పర్యటించారు. ఇక తెలుగుదేశం నుంచి ఇద్దరు ముఖ్యనేతలు అదే రోజు జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఒంగోలు రానున్నారు. యువజనులతో సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకోసం ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్ధన్ ఏర్పాట్లలో ఉన్నారు. గుంటూరు రోడ్డులో సమావేశం నిర్వహించనున్నారు. ఇక హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ మర్రిపూడిలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఇది కొండపి నియోజకవర్గం. ఇక్కడా ఆయన ప్రచారానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే నెలలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ పాల్గొనేలా ఒంగోలులో ఎన్నికల సభకు తెలుగుదేశం నేతలు సన్నాహాల్లో ఉన్నారు. రాష్ట్ర నేతల ప్రచారాలతో మళ్లీ జిల్లాలో ఎన్నికల ప్రచారం మరింత ఉధృతం కానుంది. ఇప్పటికే కొందరు అభ్యర్థులు మొదటి దశ ప్రచారం ముగించగా మరికొందరు మాత్రం ఇంకా తిరుగుతూనే ఉన్నారు. చేరికలు కొనసాగుతున్నాయి. ఫిరాయింపుల పర్వం నడుస్తోంది. నేతల కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. రాజకీయ సమీకరణల్లో మార్పుల కోసం బలాబలాలు పెంచుకునేందుకు అభ్యర్థులు తీవ్రంగా దృష్టి సారించారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

మోడీతో జతకట్టిన పార్టీలను ఓడించండి

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య ▶ 4లో

ఆమంచి నామినేషన్ ఆమోదం

- 32 నామినేషన్లకు 17 మంది అభ్యర్థులు ఫైనల్
- ఆర్ఓ సూర్యనారాయణరెడ్డి

ప్రజాశక్తి-చీరాల

కాంగ్రెస్ పార్టీ చీరాల అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ నామినేషన్ ఎట్టకేలకు ఆమోదం పొందింది. చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో ఆమంచి కష్ణమోహన్ నామినేషన్‌ను తాత్కాలికంగా నిలిపిన విషయంపై ఆర్వో సూర్యనారాయణరెడ్డి స్పష్టత ఇచ్చారు. ఏ.రామకృష్ణ అనే వ్యక్తి ఆమంచి ఫ్యాక్టరీకి సంబంధించి ప్రభుత్వానికి విద్యుత్ బకాయిలు చెల్లించాల్సి ఉందని చేసిన ఫిర్యాదు నేపథ్యంలో నామినేషన్‌ను శుక్రవారం పెండింగ్‌లో పెట్టామన్నారు. చట్టంలోని 1951 సెక్షన్ 8,8ఏ ప్రకారం నామినేషన్ తిరస్కరణపై పూర్తిగా విశదీకరించామని, ఎన్నికల నిబంధనల ప్రకారం రామకష్ణ ఫిర్యాదు చెల్లుబాటు కాకపోవటంతో ఆమంచి నామినేషన్‌ను శనివారం స్క్రూటినీ చేసి ఆమోదించామని చెప్పారు. మొత్తంగా ఈ నెల 18 నుండి జరిగిన నామినేషన్ దాఖలులో మొత్తం 39 నామినేషన్ పేర్లు రాగా అందులో డమ్మీ సెట్లు పోను 23 అభ్యర్థుల నుండి వారి నామినేషన్లను స్క్రూటినీ చేయడం జరిగిందన్నారు. ఈ స్క్రూటినీలో ఆరుగురి అభ్యర్థుల నామినేషన్ తిరస్కరణ జరిగిందన్నారు. మిగిలిన 17 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం తెలిపినట్లు స్పష్టం చేశారు.

ఒంగోలులో దాహం కేకలు

- నాలుగు రోజులకోసారి తాగునీటి సరఫరా
- సరఫరాలో ప్రణాళికలు లేని ఇంజనీర్లు
- మండు వేసవిలో నగర వాసులకు చుక్కలు..

ఇటీవల మామిడిపాలెం అంబేద్కర్ బొమ్మ వద్ద పైప్‌లైన్ లీకు ఏర్పడిన దృశ్యం (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరవాసులకు నగరపాలక సంస్థ అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. మండు వేసవిలో దాహం కేకలు పెట్టిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ఎన్నికల హడావిడిలో తలమునకలైన నేపథ్యంలో అధికారులు నీటి సరఫరాలో వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. నగరపాలక సంస్థ ఇంజినీర్ల ప్రణాళికా లోపం నగర వాసులకు శాపంగా మారింది. చెరువుల్లో సరిపడా నీరున్నా అవి ప్రజలకు ఏరోజు ఇస్తారో కూడా స్పష్టంగా చెప్పలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. గత అనేక సంవత్సరాలుగా నగరంలో మూడు రోజులకోసారి పైప్‌లైన్ల ద్వారా తాగునీటి సరఫరా జరుగుతోంది. గత నెలరోజులుగా ఈ షెడ్యూల్ నాలుగురోజులకు మార్పు చేశారు. కొన్ని ప్రాంతాల్లో మూడు రోజులు, కొన్ని ప్రాంతాల్లో నాలుగు రోజులకు ఇస్తూ ప్రజలకు నిర్దిష్ట సమాచారం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. కరెంటు కోతలు, పైప్‌లైన్‌ల లీకులను సాకుగా చూపిస్తూ వారి ఇష్టానుసారంగా షెడ్యూల్‌లో మార్పులు చేస్తుండటంతో నీరు ఎప్పుడొస్తుందో అర్థంకాక ప్రజలు హైరానా పడుతున్నారు. మరోవైపు గతంలో పగటిపూట, రాత్రి పది నుంచి 11 గంటల లోపే నీటి సరఫరా ఉండేది. ప్రస్తుతం 24 గంటలు సరఫరా చేస్తున్నారు. దీంతో ప్రజలు నిద్రమానుకొని తాగునీటిని పట్టుకునేందుకు జాగారం చేస్తున్నారు. కమిషనర్ కొత్తగా రావడం, కార్పొరేషన్ ఇంజినీర్‌గా ఉన్న అధికారి ఇన్‌ఛార్జి బాధ్యతల్లో ఉండటం కూడా నీటి సరఫరా వ్యవస్థ గాడి తప్పడానికి కారణాలుగా కనిపిస్తున్నాయి. పై స్థాయి అధికారులకు నగరంలోని నీటి సరఫరా వ్యవహారం మీద అవగాహన లేకపోవడంతో దిగువస్థాయి సిబ్బంది మీద ఆధారపడాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. కరెంటు కోతలు ఉన్నప్పుడు ఫిల్టర్ బెడ్‌ల వద్ద జనరేటర్‌లను అందుబాటులో ▶ 2లో



మాట్లాడుతున్న బ్రహ్మయ్య

దళితద్రోహి మందకృష్ణ మాదిగ

- బిజెపి భజన చేయటం సిగ్గుచేటు
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య

ప్రజాశక్తి-చీరాల

ఎమ్మార్పీఎస్ పేరు చెప్పుకొని బతుకుతున్న మందకష్ణ మాదిగ దళిత ద్రోహి అని, ముఖ్యంగా స్వలాభం కోసం మనవాద పార్టీలకు మాదిగ జాతిని తాకట్టు పెడుతున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ విమర్శించారు. చీరాల పట్టణం ఐక్యనగర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణ విషయంలో మాదిగలను టీడీపీ ఘోరంగా మోసం చేసిందన్నారు. దేశంలో దళిత ముస్లిం మైనారిటీ వర్గాలను ముంచివేస్తున్న బిజెపి పెద్దల కాళ్ల దగ్గర కష్ణమాదిగ ఉండటం సిగ్గుచేటుగా ఉందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో వెనకబడిన వర్గాలకు ఒక భరోసాగా ఉన్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కేవలం వైసీపీ ప్రభుత్వమేనన్నారు. మాదిగ జాతి వైసీపీకి పూర్తి మద్దతు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో శేషగిరిరావు, నాగార్జున, చంద్రబోస్, అవినాష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలులో దాహం కేకలు

(మొదటిపేజీ తరువాయి)

ఉంచుకోవాలి. నగరంలో ఉన్న మూడు ఫిల్టర్ బెడ్ల వద్ద ఎక్కడ కూడా జనరేటర్లు అందుబాటులో లేవు. దీంతో విద్యుత్తు సరఫరాలో ఏవైనా అవంతరాలు వస్తే ఆ ప్రభావం నగరంలో నీటి సరఫరా మీద పడుతోంది. ఇటీవల రెండో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్ పరిసరాల్లో చెట్లను కొట్టేందుకు విద్యుత్తు శాఖ అధికారులు రెండు రోజులు ఆప్రాంతంలో విద్యుత్తు సరఫరాను కొన్ని గంటలు నిలుపుదల చేశారు. దీన్ని సాకుగా చూపిన కార్పొరేషన్ అధికారులు ఫిల్టర్ బెడ్ల వద్ద కరెంటు లేదని చెప్పి నగరంలో నీటి సరఫరా షెడ్యూల్ అంతా మార్చి వేశారు. గత నెల రోజులుగా కొన్ని ప్రాంతాలకు నాలుగు రోజులు, కొన్ని ప్రాంతాలకు ఐదు రోజులకోసారి కూడా నీటి సరఫరా జరుగుతోంది. వందల కోట్ల బడ్జెట్ ఉందని గొప్పలు చెప్పుకొనే కార్పొరేషన్ పాలకవర్గం ఫిల్టర్ బెడ్ల వద్ద కరెంటు పోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్ల మీద దృష్టి పెట్టకపోవడం గమనార్హం. ఎక్కడైనా పైప్‌లైన్ మీద లీకు వస్తే ఆ లీకును వెంటనే పునరుద్ధరించడంలోనూ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోంది. గద్దలగుంట, అద్దంకి బస్టాండ్, సుజాతనగర్, దిబ్బలరోడ్డు ఓవర్ హెడ్ ట్యాంకుల పరిధిలో లీకుల బెడద ఎక్కువగా ఉంది. దీంతో ఆయా ఫిల్టర్ బెడ్ల పరిధిలోని కాలనీలకు నిత్యం తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇక శివారు కాలనీలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా అయ్యే నీటి విషయంలోనూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని కాలనీలకు ఐదు రోజులకు, ఆరు రోజులకోసారి ట్యాంకర్లు వెలుతున్నాయి. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు ఎన్నికల హడావిడిలో ఉండటంతో నగరంలో తాగునీటి సరఫరా మీద సమీక్ష కరువైంది. దీంతో మండు వేసవిలో నగర వాసులకు తాగునీటి వ్యవహారం పెద్ద సమస్యగా మరింది. నగరంలోని ఒకటో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు, రెండో సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో ఉన్న నీటి నిల్వలు వచ్చే నెల చివరి వరకు సరిపోతాయని ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది చెబుతున్నారు. ఈలోపు సాగర్ నీటితో చెరువులను నింపకపోతే జూన్ మాసంలో తాగునీటికి ఇబ్బందులు తప్పవని సమాచారం. ప్రస్తుతం సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో సంవృద్ధిగా నీరు అందుబాటులో ఉన్నప్పటికీ ఆ నీటిని సరఫరా చేసే విషయంలో కేవలం అధికారుల ప్రణాళికా లోపం కారణంగా నగర వాసులు ఇబ్బందిపడాల్సి వస్తుందని పలువురు కార్పొరేటర్లు విమర్శిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ పెద్దదోర్నాల మండల కన్వీనర్ రాజయ్య యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల అజితారావు ఆదేశాల మేరకు శనివారం వై చెర్లోపల్లి గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన 30 కుటుంబాల వారు పెద్దదోర్నాలలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో జంగం వెంకటేశ్వర్లు, గుండారెడ్డి ఆవులరెడ్డి, భట్టు వెంకటేశ్వర్లు, ఆమని వెంకటయ్య, కటారు చెంచయ్య, నల్లబోతుల రమణ, ధనంకుల రాములు, కటారు రాముడు, మట్ల పెద్ద రాముడు, పోలురాజు వెంకటేశ్వర్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గాలి వెంకటరామిరెడ్డి, సిపిఎం నాయకులు డికెఎం రఫి, దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, జడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అదనపు తరగతి గదుల పరిశీలన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్మాణంలో ఉన్న ఆదనపు తరగతి భవనాలను ఐటిడిఏ పీవో డాక్టర్ బి రవీంద్రారెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా భవ నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న ఈఎంఆర్ఎస్ఎస్‌టి 2024 ప్రశ్నాపత్రాల ముల్యాంకనాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. మూల్యాంకనం జాగ్రత్తగా చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సామ్యూల్ జోబ్, వైస్ ప్రిన్సిపాల్ లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

చంద్రశేఖర్‌కు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

జగనన్న ప్రభుత్వానికి పట్టం కట్టండి అని వైసీపీ యర్రగొండ పాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సోదరుడు తాటిపర్తి సుధాకర్, ఆయన భార్య, సింగరాయకొండ సర్పంచ్ వనజ కోరారు. శనివారం పెద్దదోర్నాల మండలంలోని ఐనముక్కల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. కోట్లాది రూపాయిలు మంజూరు చేయడం వలన గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో పరుగులు పెడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీకి లేని ప్రజాదరణ వైసీపీకి ఉందని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌ను, ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, వైస్ ఎంపిపి దర్శనం నాగయ్య, యర్రగొండపాలెం సర్పంచ్ రామావత్ అరుణాబాయి, పెద్ద దోర్నాల ఉప సర్పంచ్ రసూల్, నాయకులు అబ్దుల్ మజిద్, చంద్రకాంత్ నాయక్, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, కృష్ణారెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు : కులమతాలకు, పార్టీలకు అతీతంగా అందరికీ మంచి జరగా లంటే మరోసారి జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని వైసీపీ యర్రగొండ పాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ భార్య తాటిపర్తి భాగ్యసీమ అన్నారు. పుల్లల చెరువులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇళ్లకు వెళ్లి జగనన్న పాలనలో జరిగిన మంచిని వివరించారు. చంద్రబాబు పాలనలో మర్చిపోయిన హామీలు, జగనన్న పాలనలో అమలు చేసిన హామీలను వివరి ంచారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ ఎందుకు కావాలో వివరించారు. ప్రజల మద్దతు జగన్‌కి ఉండాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలంటే రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ అవ్వాలని అన్నారు. నియోజక వర్గంలో శాశ్వతమైన అభివృద్ధి పనులు జరగాలంటే తన భర్త తాటిపర్తి చంద్రశేఖర్‌ను ఎమ్మెల్యేగా, భాస్కర్‌రెడ్డిని ఎంపిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు గోవిందరెడ్డి, దోమకాల వెంకటేశ్వర్లు, కొర్లకుంట జానకీరఘు, సుబ్బారెడ్డి, మహిళా నాయకురాలు ఉడుముల అరుణారెడ్డి పాల్గొన్నారు.

అన్ని విధాలా అండగా ఉంటా..

(మొదటిపేజీ తరువాయి)

తాళ్లూరు మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలో పుట్టానని, మనకు తాళ్లూరు మండలంలో అన్ని గ్రామాలు సమస్యలు తెలుసుకున్నానని, ఈ పాటికి జిల్లాపరిషత్ నిధుల నుండి అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపట్టామని జిల్లాపరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. తమ కుటుంబం ప్రజాసేవలో ఉంటున్నామని, పార్టీలు, కులాలు, మతాలకతీతంగా పని చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో మహిళలు పెద్ద ఎత్తున పూలు చల్లుతూ హారతులు బట్టి శాలువాలతో సన్మానించారు. గజమాలలతో వారిని సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు మధుసూదన్‌రెడ్డి, గోళ్లపాటి మోషే, మండల పార్టీ అధ్యక్షుడు తూము సుబ్బారెడ్డి, ఇట్లాపురం సర్పంచి, మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఐవి.సుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

వైసిపితోనే సమన్యాయం

దర్శి: వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేస్తేనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని పార్టీ దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం దర్శిలోని పార్టీ కార్యాలయంలో ముండ్లమూరు మండలం మారేళ్ళకు చెందిన పలువురు వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా వేమూరి పెద్దకోటేశ్వరరావు, వేమూరు చిన్నకోటేశ్వరరావు, బాబు, సుజాత, నాగేశ్వరరావు, శేషయ్య, గుంటూరు ఏసుబాబు పలువురు మహిళలు పార్టీలో చేరారు. వీరి వెంట ముళ్ళమూరు ఎంపీపీ సునీత, బ్రహ్మానందరెడ్డి ఉన్నారు. దొనకొండ మండలం రామాపురం గ్రామానికి చెందిన దుగ్గెంపూడి వెంకటనారాయణ, పత్తి ఆంజనేయులు, వల్లెం చెన్నకేశవులు, రాజేష్, సల్మాన్, అబ్రహం, సామ్యూల్, మురికిపూడి పాపయ్యలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వీరి వెంట ఆ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి ఆళ్ల శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండల పరిధిలోని ఎర్రకురవ గూడెంలోని చెంచు గిరిజన కుటుంబాలకు జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ ఫౌండర్, డైరెక్టర్ బిషప్ రెవ. డాక్టర్ గుర్రం శేఖర్ ఆధ్వర్యంలో టార్పలిన్ పట్టలను, చిన్నారులకు నూతన వస్త్రాలు శనివారం అందజేశారు. భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మినిస్ట్రీస్ ట్రెజరర్ బెన్ని సునీతా రూత్, కో ఆర్డినేటర్ ఎంఎస్ విజయ్ కుమార్, సూపర్ వైజర్స్ ఏసన్న, దిలీప్ కుమార్, ఫీల్డ్ మిషనరీస్ యేసుదాసు, ప్రేమన్న, ఎజేమ్స్, సురేష్, ప్రభుదాసు, ఓబులేసు పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I YARLAGADDA KRANTHI w/o NALLURI SRINIVASA RAO Resident of H. No 21-22-23, Rajeev Gruhakalpa 6th Line, Opp- Dreams School, Koppolu Road, Ongole, Prakasam District, Andhra Pradesh. I have changed my Surname from **NALLURI KRANTHI to YARLAGADDA KRANTHI w/o NALLURI SRINIVASA RAO.** Hence forth, I will be known as **YARLAGADDA KRANTHI** as per my Aadhar and this name will be applicable for all purposes.

ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA NO : 86/2021

OS NO : 181/2021

దాది ఆంజనేయులు ... పిటిషనరు

వర్సెస్

జాస్తి బాలకృష్ణ ... రెస్పాండెంట్

నోటీసు

To

జాస్తి బాలకృష్ణ, S/o రామకృష్ణయ్య,
డోర్ నెంబర్ 4-19, అయ్యవారి పాలెం గ్రామం,
తంగెళ్ళ పోస్టు, మరిపూడి మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన కోర్టు వారి ఎదుట, పై తెలిపిన పిటిషనరు, పై తెలిపిన నంబరు పిటిషన్ను తనకు రావలసిన ప్రాంసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం దావా దాఖలు చేసి సదరు దావాలో ని ఈ పిటిషనులో చూయించిన షెడ్యూల్ ఆస్తిని ఆర్డర్ 38 రూలు 5CPC ప్రకారం అటాచ్ మెంట్ బిఫోర్ జడ్జిమెంట్ కోరుచూ దాఖలు చేసుకొనగా మీ నోటీస్ నిమిత్తం తేదీ : 09-05-2024 కి వాయిదా అయిఉన్నది ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలున్ననూ పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది : 09-05-2024న ఉదయం 10.30 గం.లకు హాజరుపడి మనవి చేసుకొనవలసిందిగా తెలియజేయడమైనది లేనియెడల మీ పరోక్షమందు పిటిషన్‌ను తీర్మానించెదరు అని తెలియ పరచడమైనది

షెడ్యూలు

ఐటెం నెంబర్ : 1 : ప్రకాశం జిల్లా మార్కాపురం డిస్టిక్ రిజిస్ట్రేషన్ కందుకూరు సబ్ రిజిస్ట్రీ మర్రిపూడి మండలం తంగెళ్ల గ్రామపంచాయతీ తంగెళ్ళ గ్రామం 1బి ఖాతా నెంబర్ 385, సర్వేనెంబర్ 506 లోని య 2.00 సెంట్ల మెట్ట భూమి కి హద్దులు
తూర్పు : బొమ్మినేని ధనమ్మ భూమి
దక్షిణం : బొమ్మినేనిసుబ్బారావు భూమి
పడమర : లెక్కల సుబ్బమ్మ భూమి
ఉత్తరం : జాస్తి కొండమ్మ మిగిలిన భూమి,
వ్యాల్యూ రూ : 1.30.000/-

ఐటెం నెంబర్ 2 : ప్రకాశం జిల్లా మార్కాపురం డిస్టిక్ రిజిస్ట్రేషన్ కందుకూరు సబ్ రిజిస్ట్రేషన్ మర్రి పూడి మండలం తంగెళ్ల గ్రామపంచాయతీ, తంగేళ్ల గ్రామం1బి ఖాతా నెంబర్ 385,సర్వేనెంబర్ 506 లోని య 2.07 3/4 సెంట్లు మెట్ట భూమికి హద్దులు
తూర్పు : లెక్కల సుబ్బమ్మ భూమి,
దక్షిణం : బొమ్మినేని వెంకటరావు భూమి,
పడమర : బోల్లినేని శీను భూమి
ఉత్తరం : లెక్కల పద్మభూమి
వ్యాల్యూ రూ : 1,35,000/-

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఒంగోలు
తేది : 27-04-2024 ఇట్లు

నగరికంటి శ్రీనివాసరావు
పిటీషనరు తరపు అడ్వకేట్
ఒంగోలు

ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 181/2021

దాది ఆంజనేయులు ... వాది

వర్సెస్

జాస్తి బాలకృష్ణ ...ప్రతివాది

దావాసమను

To

జాస్తి బాలకృష్ణ, S/o రామకృష్ణయ్య
డోర్ నెంబర్ 4-19, అయ్య వారి పాలెం గ్రామం,
తంగెళ్ళ పోస్టు మరిపూడి మండలం ప్రకాశం జిల్లా.

పై తెలిపిన కోర్టు వారి ఎదుట, పై తెలిపిన వాది, పై తెలిపిన నంబరు దావా ను తనకు రావలసిన ప్రాంసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం మీపై దాఖలు చేసుకోనియున్నాడు ఇందువిషయమై మీ నోటీను నిమిత్తం పై నెంబర్ దావా తేదీ : 09-05-2024 కి వాయిదా అయిఉన్నది ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలున్నను పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది 09-05-2024న ఉదయం 10.30 గం.లుకు హాజరుపడి మనవి చేసుకొనవలసిందిగా తెలియజేయడమైనది లేనియెడల మీ పరోక్షమందు దావాను తీర్మానించెదరు అని తెలియపరచడమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఒంగోలు
తేది : 27-04-2024 ఇట్లు

నగరికంటి శ్రీనివాసరావు
వాది తరపు అడ్వకేట్
ఒంగోలు

Before The Honourable Deputy Registrar of Chits at Ongole
(Application for reference of a Dispute)
Dispute No. 71 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd.,
Rep.by its Foreman / Branch Manager, Ongole ... Disputant.

Versus

1. **Bollineni Srinivasa Rao**
and 7 others ... Opponents.

Notice

To,
Opp-6. **Mannam Hanumantha Rao,** S/o **Kesava Rao,** Occ: Business, Resident at D.No.04-79, Gummalampadu Village, S.N Padu Mandal, Prakasam District.
Opp-7. **Shaik Lathief,** S/o **Pedda Lathief,** Occ: Business, Resident at D.No.01-53, 3rd Line, Peerlamanam, Kurnool Road, Ongole, Prakasam District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, ఒంగోలు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే17-05-2024**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, ఒంగోలు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Ongole
(Application for reference of a Dispute)
Dispute No. 14 of 2024

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd.,
Rep.by its Foreman / Branch Manager, Ongole ... Disputant.

Versus

1. **Makani Venkata Krishna**
and 4 others ... Opponents.

Notice

To,
Opp-2. **Degala Suresh Babu,** S/o **Sai Babu,** Occ: Record Asst in Y.A Govt Degree College, Resident at D.No. 0-10-15, Srungarapuram, Ward No.15, Bapatla, Bapatla District.
Opp-5. **Makani Gopi,** S/o **Venkata Krishna,** Occ: Business, Resident at D.No.WB 03-65/4, Sanjiv Gandhi Colony, 22 Ward Bapatla, Bapatla District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, ఒంగోలు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే17-05-2024**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, ఒంగోలు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

'శిద్దా' ఇంట్లో చోరీకి విఫలయత్నం

- దొంగలను ధైర్యంగా ఎదుర్కొన్న వాచ్‌మెన్
- గోడ దూకి పరారైన ఆగంతకులు
- సంఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎఎస్‌పి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాజీ మంత్రి, వైసిపి రాష్ట్ర నాయకులు శిద్దా రాఘవరావు ఇంటిలో దొంగతనానికి ఇద్దరు ఆగంతకులు విఫలయత్నం చేశారు. వాచ్‌మెన్‌పై దాడికి దిగారు. వాచ్‌మెన్ ధైర్యంగా వారిద్దరినీ ఎదుర్కోవటం, నిద్రిస్తున్న గన్‌మెన్ లేవటంతో ఆగంతకులు గోడ దూకి పరారయ్యారు. ఈ ఘటన ఒంగోలు నగరంలో సంచలనం కలిగించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం అర్ధరాత్రి 12.45 గంటల సమయంలో ఇద్దరు ఆగంతకులు శిద్దా రాఘవరావు ఇంటి గోడదూకి ప్రవేశించారు. ఇంటి ఆవరణలో వాచ్‌మెన్ దుర్గ కుర్చొని మొబైల్ ఫోన్‌లో వీడియోలు చూస్తున్నాడు. ఓ ఆగంతకుడు వాచ్‌మెన్‌పై దాడి చేసే ప్రయత్నంలో కిందపడగా, మరో ఆగంతకుడు వచ్చి చంపుతామని అతని నోరు మూసేందుకు ప్రయత్నించాడు. వాచ్‌మెన్ ఆగంతకులను ప్రతిఘటిస్తూ

సిసిపుటేజీలో నమోదైన ఆంగతకుడి ఫొటో

గట్టిగా కేకలు వేయటంతో ఈ అలికిడికి గన్‌మెన్ మోహన్ నిద్రలేచాడు. దీంతో ఆగంతకులు వాచ్‌మెన్‌ను విడిచిపెట్టి ఇంటి గోడ దూకి పరారయ్యారు. అనంతరం సంఘటనా స్థలాన్ని ఏఎస్‌పి(క్రైమ్) ఎస్.శ్రీధర్‌రావు, ఒంగోలు వన్‌టౌన్ సిఐ ఎం.లక్ష్మణ్ పరిశీలించారు. సిసి టివి ఫుటేజీలను పరిశీలించారు. వాచ్‌మెన్, గన్‌మెన్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆగంతకులు ఇంటిలో చోరీకి విఫలయత్నంపై మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కుమారుడు శిద్దా వెంకటసుధీర్‌కుమార్ పోలీసులకు వివరించారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించారు.

త్వరలోనే నిందితులను పట్టుకుంటాం

- ఎఎస్‌పి ఎస్.శ్రీధర్‌రావు

మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఇంటిలో చోరీకి విఫలయత్నం చేసిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఎఎస్‌పి(క్రైమ్) ఎస్.శ్రీధర్‌రావు తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఇద్దరు ఆగంతకులు గోడ దూకి ఇంట్లోకి ప్రవేశించి వాచ్‌మెన్‌పై దాడికి దిగి నోరు మూసే ప్రయత్నం చేశారన్నారు. ఆగంతకులు చాకులు పట్టుకొని వాచ్‌మెన్‌పై దాడికి దిగారని, వాచ్‌మెన్ ప్రతిఘటించటం, గన్‌మెన్ నిద్ర లేవటంతో ఇద్దరు ఆగంతకులు పరారయ్యాయన్నారు. శిద్దా కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి త్వరలోనే నిందితులను పట్టుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు వన్‌టౌన్ సిఐ ఎం.లక్ష్మణ్, క్లూస్ టీమ్ సభ్యులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ రాజేష్

హత్య కేసులో నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వ్యక్తి హత్యకేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు సిఐ రాజేష్ తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ వివరాలు వెల్లడించారు. సిఐ కథనం ప్రకారం... యర్రగొండపాలెంకు చెందిన యలగాల శ్రీనివాసులు హత్యకు గురయ్యాడు. మృతుడి తండ్రి యలగాల వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అందులో భాగంగా నిందితుడు ఒరుగంటి రాజేష్‌ను అరెస్టు చేశారు. మృతుడు శ్రీనివాసులు, నిందితుడు ఒరుగంటి రాజేష్ స్నేహితులు. ఈనెల 25న మందు తాగే విషయంలో ఇద్దరూ గొడవపడ్డారు. ఈ క్రమంలో శ్రీనివాసులు రాజేష్‌ను కొట్టాడు. దీంతో రాజేష్ శ్రీనివాసులును చంపాలని నిర్ణయించుకున్నాడు. ఆరోజు రాత్రి రవీంద్ర హాస్పిటల్ పక్క బజారులో కొత్తగా నిర్మిస్తున్న షేక్ మహమ్మద్ రఫీ ఇంటి వద్ద శ్రీనివాసులు పడుకొని ఉన్నారు. పథకం ప్రకారం రాజేష్ ఇనుప రాడ్డుతో శ్రీనివాసులు ముఖం మీద దాడి చంపాడు. నిందితుడు రాజేష్‌ను యర్రగొండపాలెం పట్టణంలోని మార్కాపురం వెళ్ల రోడ్డులో అనకుంట వద్ద పోలీసులు అరెస్టు చేశారు. ఈ సమావేశంలో ఎస్ఐ సుదర్శనం, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సురేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-సింగరాయకొండ

రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపి నియోజకవర్గంలోని కొండపి, జరుగుమల్లి, సింగరాయకొండ, మర్రిపూడి, టంగుటూరు, పొన్నలూరు మండలాలకు చెందిన వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు సింగరాయకొండలోని మంత్రి గృహానికి చేరుకొని మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గజమాలతో సత్కరించారు. మంత్రి సురేష్ కుమారుడు విశాల్, కుమార్తె షీస్టి ఆధ్వర్యంలో పుట్టినరోజు కేకును కట్ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల పూజలు

కొండపి : వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి ఆదిమూలపు సురేష్ జన్మదిన సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా నిరదవోలు కోటసత్యమ్మ అమ్మవారి గుడిలో కొండపి మండల వైసిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్టావారిపాలెం, నేతివారపాలెం గ్రామ నాయకులు బొక్కిసం ఉపేంద్ర చౌదరి, దివి శ్రీనివాస్ రావు, రావెళ్ల రాజీవ్ చౌదరి, కామని సాయి, బెజవాడ మురళి, కట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కొండపి : మన ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓ పేద కుటుంబానికి ఆర్థిక కొండపి కళాశాల ప్రిన్సిపల్ ఎం.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆర్థిక సాయం శనివారం అందజేశారు. మర్రిపూడి మండలం జువ్విగుంట గ్రామానికి చెందిన ఆర్.నాగమణి భర్త శ్రీనివాసన్ మరణించాడు. భర్త దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేక నాగమణి ఇబ్బందులు పడుతుంది. ఈ విషయం గురించి మన ఫ్రెండ్స్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో రూ.11వేలు నగదు, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కవాతు

ప్రజాశక్తి- పామూరు

ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కోవాలని కనిగిరి డిఎస్‌పి రామరాజు తెలిపారు. ఓటర్లకు భరోసా కల్పిస్తూ పామూరులో సిఆర్‌ఫిఎఫ్, పోలీసు సిబ్బంది శనివారం కవాతు నిర్వహించారు. అనంతరం స్థానిక మమ్మీ డాడీ సెంటర్‌లో ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ రామ్ నాయక్, పామూరు, సిఎస్‌పురం ఎస్ఐలు సైదుబాబు, ప్రేమ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదరించండి అభివృద్ధి చేస్తా : మేరుగ

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆదరిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, వైసిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి మేరుగ నాగార్జున తెలిపారు. మండల పరిధిలోని చేకూరపాడు, చౌటపాలెం గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నాగార్జున మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, నాయకులు కంచర్ల సుధాకర్, పోలినేని

ఎన్నికల ప్రచారంలో మంత్రి నాగార్జున

కోటేశ్వరరావు, బాలకష్ట, డానియల్ , కాట్రగడ్డ శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ముస్లిములను ఓటు అడిగే హక్కు వైసిపికి లేదు

శాసనమండలి మాజీ చైర్మన్ హాజీ షరీఫ్

ప్రజాశక్తి -కనిగిరి

ముస్లింలను ఓటు అడిగే హక్కు వైసిపికి లేదని శాసనమండలి మాజీ చైర్మన్ హాజీ షరీఫ్ తెలిపారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో ముస్లిం మైనారిటీలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపికి ఓటు వేస్తే బిజెపికి వేసినట్లే అని వైసిపి సోషల్ మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. టిడిపి ముస్లింలకు అండగా ఉంటుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డిని, ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా పామూరుకు చెందిన 18ముస్లిం మైనారిటీ

టిడిపిలో చేరిన వారితో హాజీ షరీఫ్

కుటుంబాల వారు టిడిపిలో చేరారు. హాజీ షరీఫ్, మాగుంట శ్రీనివాసరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

ఓటు వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి -కనిగిరి

ఓటర్లలో చైతన్యం కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు కనిగిరి స్వీప్ నోడల్ అధికారి బి.శ్రీరాములు తెలిపారు. బలమైన ప్రజాస్వామ్యం కోసం అర్హులైన పౌరులందరూ ఓటు హక్కు వినియోగించుకునే దిశగా కనిగిరి పట్టణంలోని నాజ్ సెంటర్ స్వీప్(క్రమబద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యం) కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు భారత ఎన్నికల కమిషన్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికులకు ఓటు హక్కు, ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు వినియోగంపై స్వచ్ఛంద సంస్థల సహకారంతో విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్ కుమార్,పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ రమేష్ బాబు, ఎన్నికల అధికారులు, విఆర్ఓ ప్రసాద్ రెడ్డి,బిఎల్ఓలు ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదెలు మృత్యువాత

ప్రజాశక్తి-కొనకనమిట్ల

విద్యుత్ షాక్‌తో ఆరు గేదెలు, ఒక దూడ మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన మండల పరిధిలోని అంబాపురం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. అంబాపురం ఎస్‌సి కాలనీకి కొందరు మేత కోసం తమ గేదెలను సమీప పొలాల్లో తోలు కెళ్లారు. పొలంలో మేత మేస్తున్న సమయంలో తెగిపడి ఉన్న విద్యుత్ తీగ తగలడంతో విద్యుత్ షాక్‌గురై అక్కడిక్కడే మృతిచెందాయి. ఈ ఘటనలో పెరిక డానియల్‌కు చెందిన రెండు గేదెలు, పెరికే బుజ్జికి చెందిన రెండు గేదెలు, సువార్తమ్మకు చెందిన ఒక గేదే, పెరికె అబ్రహంకు చెందిన ఒక గేదే, పెరికే కొండయ్యకు చెందిన దూడ మతి చెందాయి. మృతి చెందిన సుమారు రూ.2.50 లక్షలపై పైగా ఉంటుందని బాధితులు పెరికే డానియేలు, బుజ్జి తెలిపారు. గేదెలు మృతి చెందడంతో తాము జీవనాధారం కోల్పోయినట్లు వారు తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు. .

బాలికపై అత్యాచార యత్నం

ప్రజాశక్తి-ముండ్లమూరు

బాలికపై అత్యాచారానికి యత్నించిన వ్యక్తిని ఆమె తలిదండ్రులు పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన మండల పరిధిలోని నాయుడుపాలెం పంచాయతీ పరిధిలోని తమ్ములూరు గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చొప్పరపు బ్రహ్మం అనేక వ్యక్తి ఓ బాలిక అత్యాచారానికి యత్నించాడు. బాలిక ప్రతిఘటించి కేకలు వేసింది. దీంతో ఆమె తల్లిదండ్రులు బ్రహ్మం పట్టుకొని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సార్వత్రిక సమరం

మోడీతో జతకట్టిన పార్టీలను ఓడించండి

సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి - బాపట్ల

నరేంద్ర మోడీ అడుగులకు మడుగులొత్తే టిడిపి, వైసిపిలను చిత్తుగా ఓడించి రాష్ట్రంలో ఇండియా వేదిక పార్టీలకు పట్టం కట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య కోరారు. నందిరాజుతోటలో కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి గంటా అంజిబాబు విజయాన్ని కోరుతూ శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్రాల్లో మతకల్లోలాలు సృష్టించే మతతత్వ పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. ఎంఎల్ఎ అభ్యర్థి గంటా అంజిబాబు మాట్లాడుతూ వైసిపి పాలనలో అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన కోన రఘుపతిని ఓడించాలని అన్నారు. మోడీతో కొమ్మక్కైన రాజకీయ పార్టీలను తరిమికొట్టాలని అన్నారు. కాంగ్రెస్‌కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

వైసిపి పాలనపై ఎన్డీఏ ఛార్జిషీట్

ప్రజాశక్తి - బాపట్ల

జగన్ ప్రభుత్వంలో రూ.8లక్షల కోట్ల దోపిడీకి పాల్పడిన వైసీపీపై ఎన్‌డిఎ చార్జ్ షీట్ విడుదల చేసిందని టిడిపి బాపట్ల జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు అన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన ఆయన స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తనను జిల్లా అధ్యక్షుడిగా నియమించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపి, బీజేపీ, జనసేన కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు నూతన అధ్యక్షులుగా నియమితులైన సలగల రాజశేఖర్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. వేగేశన నరేంద్ర వర్మ, టిడిపి పార్లమెంటు ఎన్నికల పరిశీలకులు, అద్దంకి మాజీ ఎంఎల్ఎ బాచిన చెంచు గరటయ్య మాట్లాడుతూ మద్యం అమ్మకాలపై డిజిటల్ లావాదేవీలు అనేవే లేవని అన్నారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీలతో పాటు పార్లమెంటును టిడిపి అభ్యర్థులనే గెలిపించుకోవాలని కోరారు.

చార్జిషీట్ పత్రాన్ని విడుదల చేస్తున్న టిడిపి నాయకులు

ఎన్నికల ప్రచారంలో టిడిపి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్

టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి

ప్రజాశక్తి - మేదరమెట్ల

సంక్షేమం, అభివృద్ధి సక్రమంగా జరగాలంటే టిడిపి అధికారానికి రావాలని టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కొరిసపాడు మండలంలోని రావినూతల గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకో జగన్ పోయి సైకిల్ రావాలని ఓటర్లతో అన్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తూ రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని వివరించారు. సజావుగా అభివృద్ధి సాగాలంటే టిడిపి ప్రభుత్వమే రావాలని కోరారు. ఆయన వెంట చెనుపాటి హరిబాబు, కారుసాల గురు బాబు, మేదరమెట్ల శ్రీనివాసరావు, కారుసాల నాగేశ్వరరావు, కారుసాల ప్రతాప్, మాజీ ఎంపీటీసీ రామినేని వెంకటరమణ పాల్గొన్నారు.

ఏలూరికి కెబిఎస్ యువత సంఘీభావం

ప్రజాశక్తి - పర్చూరు

టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావుకు కాపు, బలిజ సంఘం యువత అధ్యక్షుడు ధరణి గోపాలకృష్ణమూర్తి మద్దతు తెలిపారు. ఏలూరి గెలుపు కోసం తమ సంఘం యువత కృషి చేస్తుందని అన్నారు. కొత్తూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన యువ ఎంఎల్ఎ ఏలూరి విజయానికి ప్రతి ఒక్కరు అవిశ్రాంతంగా పని చేయాలని కోరారు. అభివృద్ధి ప్రదాత ఏలూరికి కాపు, బలిజ యువత మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గ కెబిఎస్ అధ్యక్షులు నల్లపోతు తేజ, కె సందీప్ తేజ పాల్గొన్నారు.

ఏలూరిని సత్కరిస్తున్న కెబిఎస్ యువత

టిడిపిలో చేరిన వారితో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

గొట్టిపాటి సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని మక్కెనవారిపాలెం ఎస్సీ కాలనీకి చెందిన మాజీ ఎఎంసి చైర్మన్ గద్దల ప్రసన్న రాజకుమార్, 50 కుటుంబాల ఎస్సీ కాలనీవాసులు గొట్టిపాటి చౌదరిబాబు, మక్కెన జగదీష్ ఆధ్వర్యంలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవి కుమార్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తెల్లప్రోలు రమేష్, ధూపాటి ఏసోబు, అట్లా చిన్న వెంకటరెడ్డి, అట్లా పెద్ద వెంకటరెడ్డి, సన్నె బోయిన గురుయాదవ్, మాదాల సుబ్బారావు, జిర్రా విజయ బాబు, ఎంపీపీ యలమంద, మాజీ ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, వాసురెడ్డి, లక్కెపోగు రాజారత్నం, మందా వీరాంజనేయులు, పాలెపోగు వీరయ్య, మందా ముసలయ్య, దేవరకొండ రాంబాబు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఆనంద్ బాబు, కృష్ణ ప్రసాద్

ఐలవరంలో ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి నక్క ఆనందబాబు, టిడిపి బాపట్ల ఎంపి అభ్యర్థి కృష్ణప్రసాద్ మండలంలోని ఐలవరంలో శనివారం విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేశారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. టిడిపి నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో రేపల్లె మాజీ ఎంఎల్ఎ బొమ్మనేని వెంకటసుబ్బయ్య, జనసేన ఇన్‌ఛార్జి ఊసా రాజేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, మాచర్ల నాగరాజు, దీపాల ప్రసాదు, వామనపల్లి కోటేశ్వరరావు, అనగాని ఏడుకొండలు పాల్గొన్నారు.

పేద వర్గాల అభివృద్ధికే వైసీపీ మేనిఫెస్టో

సమావేశంలో ఎంపి మోపిదేవి వెంకటరమణరావు

ప్రజాశక్తి - నగరం

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదలను దృష్టిలో పెట్టుకుని మేనిఫెస్టో విడుదల చేశారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు పేర్కొన్నారు. ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య పేర్కొన్నారు.

కర్లపాలెం : సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదల అభ్యున్నతి కోసమే మేనిఫెస్టో రూపొందించారని సినీ రచయిత కోన వెంకట్ అన్నారు. మండలంలోని పాత నందాయపాలెంలో వైసీపీ ఎంఎల్ఎ అభ్యర్థి కోన రఘుపతికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గతంలో ఉన్న పథకాలకు కొనసాగింపుగానే మేనిఫెస్టో రూపొందించారని అన్నారు. ఎంఎల్ఎగా రఘుపతిని, ఎంపిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు.

అద్దంకి : పేదలైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చి ఆర్థికంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మేనిఫెస్టో జన రంజకంగా ఉందని వైసిపి అభ్యర్థి పానెం హనిమిరెడ్డి అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన మాట నిలబెట్టు కోవడంలో, బటన్ నొక్కి లబ్ధి చేకూర్చటంలో గత ఐదేళ్లగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల నమ్మకాన్ని పొందిన నేతగా ఎదిగారని అన్నారు.

ఎన్నికల ప్రచారంలో సినీ రచయిత కోన వెంకట్

సమావేశంలో వైసిపి అభ్యర్థి హనిమిరెడ్డి

మంత్రి సురేష్‌ను సత్కరిస్తున్న వైసిపి నేతలు

మంత్రి సురేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

ప్రజాశక్తి -మర్రిపూడి

విద్యాశాఖ మంత్రి, వైసిపి కొండెపి ఎంఎల్ఎ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వైసీపీ నాయకులు సింగరాయకొండ వైసిపి కార్యాలయంలో మంత్రిని కలిసి కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, చిమట, మర్రిపూడి సొసైటీ అధ్యక్షులు మాకినేని వెంకట్రావు, భోగసముద్రం విజయ భాస్కరరెడ్డి, పిచ్చిరెడ్డి, బోదా రమణారెడ్డి, సుబ్బారెడ్డి, సర్పంచ్ కదిరి భాస్కరరావు, మాచేపల్లి నాగయ్య, కె బ్రహ్మా నందరెడ్డి, ఇసుకొల్లు మాదిరెడ్డి, కోటేశ్వరరెడ్డి, నారపరెడ్డి, మాచేపల్లి హనుమంతరావు, కె సాల్మన్, వనిపెంట మల్లికార్జునరెడ్డి, శ్రీనివాసరావు, రాంబాబు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి బూరుగ సుబ్బారావు

బిజెపి కూటమిని ఓడించండి

ప్రజాశక్తి - కొల్లూరు

వామపక్ష నేతలతో కలిసి కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి బూరుగ సుబ్బారావు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే మేనిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థుల్ని, పరోక్షంగా బిజెపిని సమర్థిస్తున్న వైసిపిని ఓడించాలని కోరారు. మే 13న ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను, ఎంపిగా జెడి శీలంను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, తోకలవానిపాలెం సర్పంచ్ టీ కృష్ణమోహన్, కాంగ్రెస్ ఇన్చార్జి తాడికొండ వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, నగేష్, సిపిఎం నాయకులు ఎం సత్యనారాయణ, బొనిగల సుబ్బారావు, వేములపల్లి వెంకటరామయ్య, సిపిఐ నాయకులు బాబిరెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

పరిశ్రమలు స్థాపించి సంపద సృష్టిద్దాం

టిడిపి బాపట్ల ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్

ప్రజాశక్తి - బాపట్ల

ఈ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు అపారమైన వనరులు ఉన్నాయని టిడిపి ఎంపి అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. వనరులను సద్వినియోగం చేసుకొని యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తామని అన్నారు. ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి అధికారంలోకి రాగానే బాపట్ల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎంపీగా గెలిచి ప్రజలకు కనపడకుండా పోయామనే భావన వీడి, అభివృద్ధిని ఆకాంక్షించి టిడిపికి ఓటేసి ఎంఎల్ఎగా నరేంద్ర వర్మను, ఎంపీగా తనను గెలిపించాలని కోరారు. టిడిపి బాపట్ల జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు, టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ, ఎన్నికల పరిశీలకులు బాచిన చెంచు గరటయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి ఎంపి అభ్యర్థి టి కృష్ణ ప్రసాద్

సార్వత్రిక సమరం

ప్రచారం నిర్వహిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

వలసదారులను నమ్మొద్దు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి -శింగరాయకొండ

కొండపి నియోజకవర్గ ప్రజలు వలసదారులను నమ్మొద్దని టిడిపి అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. జరుగుమల్లి మండల పరిధిలోని చిరుకూరపాడు, నర్సింగోలు, రామచంద్రపురం, పైడిపాడు, అక్కచెరువుపాలెం, సతుకుపాడు, కామేపల్లి గ్రామాలలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వామి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నయ వంచక పాలన రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అర్థమైందన్నారు. ఆదిమూలపు సురేష్ వలస పక్షి అంటే తెగ గింజుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలకు, కొండపి నియోజకవర్గ ప్రజలకు వైసిపి ప్రభుత్వం ఏం చేసిందో చెప్పుకోలేక జగన్‌రెడ్డి చెల్లి అన్న కనికరం లేకుండా ఆడవాళ్లు కట్టుకున్న చీరల గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు తీసుకొచ్చిన సూపర్ సిక్స్ పథకాలు విస్తతంగా ప్రజల్లోకి వెళ్లాయని తెలిపారు. వైసిపి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చిత్తూరు జిల్లా నుంచి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, కొండపి ఎమ్మెల్యే అభ్యర్థి యర్రగొండపాలెం నుంచి సురేష్‌ను తీసుకొచ్చారన్నారు. దామచర్ల, మాగుంట కుటుంబాలు ప్రజా శ్రేయస్సు కోసం గత 30 ఏళ్లగా కషి చేస్తున్నారని, ఆ కుటుంబాలపై నేటికీ చిన్న అవినీతి, ఆరోపణ కూడా లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, పోటు పెదబాబు, దగ్గుమాటి సుబ్బారెడ్డి, పేముల విజయనిర్మల, జనసేన నాయకుడు కనపర్తి మనోజ్ కుమార్, బిజెపి నాయకుడు బాలకోటయ్య, స్థానిక నాయకులు నంబూరి వీరరాఘవులు, గొర్రెపాటి మాధవ, నలతోటి రామారావు, గుండపనేని వెంకటేశ్వర్లు, ఆరికట్ల రమణయ్య, పాతూరి కోటేశ్వరరావు, రావి నాగేశ్వరరావు, గొల్లపూడి శ్రీనివాసులు, బత్తిన కష్ణారావు, బత్తిన పూర్ణచంద్రరావు, కొమ్మలపాటి కష్ణ, మండవ మల్లికార్జున, బాబు, నల్లయ్య, రమేష్ రెడ్డి, ఏలూరి రాంబాబు, గంటా చిరంజీవి పాల్గొన్నారు.



టిడిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే స్వామి

టిడిపిలో చేరిక

శింగరాయకొండ మండలం పాకల గ్రామ పంచాయతీకి చెందిన 10 కుటుంబాల వారు బుధవారం టిడిపిలో చేరారు. గొల్లమూడి శ్రీనివాసరెడ్డి, బత్తుల రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి సమక్షంలో వారు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి కృషి

టిడిపి రోడ్ షో

ప్రజాశక్తి -వెలిగండ్ల

తనను ఆదరిస్తే టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రారంభించి వైసిపి ప్రభుత్వంలో అర్ధంతంగా నిలిచిపోయిన రహదారి పనులను పూర్తి చేస్తామని టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. మండలంలోని మొగులూరు శనివారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాగుంట మాట్లాడుతూ తనను గెలిపేస్తే అర్ధాంతంగా నిలిచిన బల్లవరం మొగులూరు రోడ్డు నిర్మాణానికి పూర్తి చేస్తామని తెలిపారు. పద్మాపురం బొంతగుంట్ల రహదారులను తన పూర్తి చేసి మొగులూరు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కలిగిని అసౌకర్యాన్ని దూరం చేస్తామని తెలిపారు. టిడిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యే, మాగుంట ఎంపీగా ఉన్న సమయంలో ఎంపీ నిధులను కనిగిరి నియోజక వర్గానికి ఎక్కువగా విడుదల చేయించి ప్రజల దాహార్తిని తీర్చేందుకు కషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముత్తి రెడ్డి వెంకట రెడ్డి, మొగులూరు గ్రామ అధ్యక్షుడు పల్నాటి బాల కోటిరెడ్డి, నాయకులు పల్నాటిగొర్ల పెద్ద కోటిరెడ్డి, కర్నాటి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి దేవిరెడ్డి, కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డుషోలో పాల్గొన్న ఎంపీ మాగుంట, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

టిడిపిలో చేరిక

వెలిగండ్ల మండలం మోటుపల్లి గ్రామ సర్పంచి గాలి తిరుపతిరెడ్డి టిడిపిలో చేరారు. కనిగిరిలోని అమరావతి గ్రౌండ్‌లో టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి, టిడిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తిరుపతిరెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, డిసిఎంఎస్ మాజీ అధ్యక్షుడు బీరం వెంకటేశ్వరరెడ్డి, సింగల్ విండో మాజీ డైరెక్టర్ ముక్కు శ్రీరాములు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే సమన్యాయం : మాగుంట

ప్రజాశక్తి -కనిగిరి

టిడిపితోనే అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగుతుందని టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్‌లో టిడిపి కనిగిరి పట్టణ మరియు మండల నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టిడిపి కనిగిరి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాగుంట మాట్లాడుతూ నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్, నిమ్జ్, ట్రిపుల్ ఐటీ కళాశాల, వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి, ఇంటింటికి కుళాయిల ద్వారా సురక్షత జలాలు అందించేందుకు వైసిపి ప్రభుత్వం మొండి చేయి చూపినట్లు విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే కనిగిరి నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో లేరని తెలిపారు. అనంతరం సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, మనోహర్రావు, నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులతో మాట్లాడుతున్న మాగుంట, డాక్టర్ ఉగ్ర

చిరు వ్యాపారుల సమస్యలు తెలుసుకున్న మాగుంట

టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, టిడిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు నరసింహారెడ్డితో కలిసి శనివారం చాయ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని చిరు వ్యాపారులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సైకిల్, స్కూటర్ ఎక్కి పట్టణంలోని ప్రధాన వీధులలో ప్రచారం నిర్వహించారు. ఎంపీగా తనను ఎమ్మెల్యేగా డాక్టర్ ఉగ్రను గెలిపిస్తే కనిగిరి మున్సిపాలిటీని అభివద్ధి చేస్తామని తెలిపారు. చిరు వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు నమ్ముల వెంకటేశ్వర్లు, నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, తమ్మినేని వెంకట రెడ్డి, తమ్మినేని సురేంద్ర, కనిగిరి మనోహరరావు, పచ్చవ చంద్రశేఖర్, పల్లా మాలకొండయ్య, పాలూరి సత్యం, ఈదర రవికుమార్, చింతలపూడి వాసుదేవరావు, నజీముద్దీన్, చిలకపాటి లక్ష్మయ్య, ఆర్‌వి.నారాయణ, సుబ్బారావు, చెరుకూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి

గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

టిడిపి తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని టిడిపి దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. తాళ్లూరు మండల పరిధిలోని లక్కవరం, రామభద్రపురం, దోసకాయలపాడు గ్రామాలలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే గ్రామాల్లో అభివద్ధి జరిగిందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాకా గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. మౌలిక వసతుల జాడే లేదని విమర్శించారు. వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరగాలంటే టిడిపిని గెలిపించాలన్నారు. వైసిపి ప్రభుత్వం మూడు రాజధానులు పేరుతో ఆంధ్రప్రదేశ్‌ను రాజధాని లేని రాష్ట్రంగా చేసినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఒంగోలు ఎంపీగా మాగుంట శ్రీనివాసరెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే నారపుశెటి పాపారావు, టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, నాయకులు మేడగం వెంకటేశ్వర్‌రెడ్డి, బొడ్డు హనుమారెడ్డి, తూము లక్ష్మిరెడ్డి, ఆదినారాయణ, రామభద్రపురం నాయకులు యాతం చౌడిరెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి సురేష్

పేదల సంక్షేమానికి కృషి : మంత్రి

ప్రజాశక్తి -శింగరాయకొండ

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి, మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. టంగుటూరు గ్రామపంచాయతీ పరిధిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ నగర్‌లో శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఐదేళ్లపాటు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ అభివద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. పేదల సంక్షేమం కోసం సిఎం జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నసట్లు తెలిపారు. ప్రభుత్వ రంగ విద్యాభివృద్ధి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే నాడు– నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చి దిద్దుతున్నట్లు తెలిపారు. తొలుత ఈనెల 30న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి టంగుటూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నేపథ్యంలో హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. జాతీయ రహదారి సమీపంలోని జూనో బేకరీ వద్ద హెలిప్యాడ్ కోసం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వైసిపి నాయకులతో సమావేశం నిర్వహించాఉరు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పటాపంజుల కోటేశ్వరమ్మ, నాయకులు చింతపల్లి హరిబాబు, పుట్టా వెంకట్రావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సంక్షోభంలో మైనారిటీల సంక్షేమం

ముస్లిం, నూర్‌బాషాల ఆత్మీయ సమ్మేళనంలో శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో ముస్లిం మైనారిటీల సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టివేశారని శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్, టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శనివారం యర్రగొండపాలెం పట్టణంలోని ముస్లిం షాదీఖానాలో టిడిపి ఆధ్వర్యంలో ముస్లిం, నూర్ బాషాల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభ లో వారు మాట్లాడారు. ముస్లిం ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వారికి తీవ్ర అన్యాయం చేసిందని మండి పడ్డారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ముస్లిములపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికా రం కోసం, ముస్లింల ఓట్ల కోసం మొసలి కన్నీరు కార్చిన జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లిముల సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నీ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దుచేసి ముస్లిములను దగా చేశారని అన్నారు. రాష్ట్రంలో మైనారిటీ వర్గాలపై వందమంది కిపైగా దాడులు, హత్యలు, ఆత్మహత్యలకు వైసిపి ప్రభుత్వం వేధింపులే కారణమని అన్నారు. మైనారిటీ వర్గాలను చిత్రహింసలకు గురిచేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని అన్నారు. ముస్లిం మైనారిటీలకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు

మాట్లాడుతున్న శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్, చిత్రంలో గూడూరి ఎరిక్షన్‌బాబు, హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తలు

చేయకుండా మోసం చేశారని అన్నారు. ముస్లింల సంక్షేమం, అభివృద్ధికి టిడిపి కట్టుబడి ఉందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ముస్లిములకు అనేక రకాల అభివృద్ధి ఫలాలు అందించామని గుర్తు చేశారు. 50 శాతం సబ్సిడీతో రూ.2 లక్షల వరకు రుణాలు రూ.50 కోట్లతో నూర్ బాషా ఫెడరేషన్ ఏర్పాటు చేశామని అన్నారు. పేద ముస్లిం విద్యార్థు లకు ఉర్దూ ఇంగ్లీష్ మీడియంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి స్కాలర్ షిప్పులు అందించినట్లు తెలిపారు. పేద ముస్లిం విద్యార్థులకు విదేశీ విద్యకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం చేసినట్లు గుర్తు చేశారు. దుల్హన్ పథకం ద్వారా రూ.50 వేలను ఎలాంటి షరతులు లేకుండా 38 వేల మంది కి ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. 300కుపైగా షాదీఖానాలను ఏర్పాటు చేసి అత్యాధునిక హంగులతో నిర్మించామని అన్నారు. ఇళ్ల నిర్మాణం, ముస్లిం యువతకు ఉపాధి అవకాశాలు, వేలాది మసీదులకు మరమ్మతులు, పునర్నిర్మాణం, ఉర్దూ భాషకు అధికార భాషగా గుర్తింపునకు టిడిపి కృషి చేసిందని అన్నారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. ముస్లిముల అభ్యున్నతి లక్ష్యంగా టిడిపి పనిచేస్తుందని అన్నారు. తొలుత అతిథులకు ముస్లిములు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత డాక్టర్ మన్నె రవీంద్ర, టిడిపి ముస్లిం మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మాబు, ఎస్ఎండి యూసఫ్, గఫూర్, షేక్ సుభాని, షేక్ మస్తాన్‌వలి, షేక్ వలి, గురిజేపల్లి జిలానిలతో పాటు ఐదు మండలాల్లోని ముస్లిం, నూర్ బాషాలు పాల్గొన్నారు.

నూతన గృహ ప్రవేశ వేడుకల్లో మంత్రి నాగార్జున

ప్రజాశక్తి-సంతనూతలపాడు: మండలంలోని గురవారెడ్డిపాలెం గ్రామ వైసిపి నాయకులు నలమాలపు కృష్ణారెడ్డి శనివారం జరిగిన నూతన గృహ ప్రవేశ వేడుకల కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మేరుగు నాగార్జున ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి, గ్రామ వైసీపీ నాయకులు మారెడ్డి పవన్ కుమార్ రెడ్డి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లను ఎందుకు రద్దు చేశారు?

ప్రజాశక్తి-గిద్దలూరు

పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను ఎందుకు రద్దు చేశారో వైసీపీ పాలకులు సమాధానం చెప్పాలని గిద్దలూరు టిడిపి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి వైసీపీ పాలకులను ప్రశ్నించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు రోడ్డుపైన జీవనోపాధి చేసుకొనే చిరు వ్యాపారులను కలుసుకొని టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను వారికి వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ గిద్దలూరు టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసులురెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కౌన్సిలర్ బూనెబోయిన చంద్రశేఖర్ యాదవ్, బిజెపి, జనసేన, నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలిపిస్తే అభివృద్ధి చేస్తా: కరణం

ప్రజాశక్తి-చీరాల: తనను ఆదరించి గెలిపిస్తే చీరాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని వైసిపి అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా చీరాల మండలం రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలో గడప గడపకూ ఎన్నికల ప్రచారం విజయవంతంగా సాగింది. ఈ ప్రచారానికి వెంకటేష్ సతీమణి కరణం గీత, అక్క, గోరంట్ల సుధారాణి హాజరై వైసీపీ కరపత్రాలు పంచారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో అభ్యర్థి వెంకటేష్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసుల కవాతు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు మేమున్నామని భరోసా ఇచ్చేందుకు పోలీసులు కవాతు నిర్వహిస్తున్నారు. పెద్దదోర్నాల మండలంలోని నల్లగుంట్ల, రామచంద్రకోట, చింతల అగ్రహారం, కటకానిపల్లి, చిన్నదోర్నాల గ్రామాల్లో తమిళనాడు స్పెషల్ పోలీసులతో శనివారం దోర్నాల ఎస్ఐ అంకమరావు ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని అన్నారు. ప్రజలకు, ఓటర్లందరికీ రక్షణగా తామున్నామని ధైర్యం ఇచ్చేందుకే ఈ కవాతు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

చలివేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-గిద్దలూరు: పట్టణంలో పెద్ద కూరగాయల మార్కెట్, కుమ్మరామంకట్ట, రైల్వే స్టేషన్ వద్ద నగర పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఉయ్యాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన నగర పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని, కాబట్టి ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండల ప్రజా పరిషత్ సమావేశం హాలులో శనివారం ఎంపీడీవో వి హేమలతాదేవి ఆధ్వర్యంలో ఎంపిపి కడప లక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో హేమలతాదేవి మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ అనూష మాట్లాడారు.

టిడిపి నాయకులతో సమావేశం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఒంగోలులో సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్ విజయ్‌కుమార్ వారి నివాసంలో శనివారం నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు మండల స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి తేనేటి కృష్ణ ప్రసాద్ సతీమణి తేనేటి శిరీష, నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, రాష్ట్ర టిడిపి సెక్రెటరీ అడకా స్వాములు, నాలుగు మండల పార్టీ అధ్యక్షులు, మద్దినేని హరిబాబు, తేళ్ల మనోజ్ కుమార్, గొల్లపూడి సుబ్బారావు, గొట్టిపాటి రాఘవరావు, మండవ జయంత్‌బాబు, మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తేనే పేదలకు న్యాయం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పేద ప్రజల కష్టాలు తెలిసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల అజితారావు అన్నారు. శనివారం మండలంలోని వాదంపల్లి, అమానుగుడిపాడు గ్రామాలలో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలతో అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. వైసీపీ పాలనలో పేద ప్రజల జీవితాలు ఎంతో ఛిన్నాభిన్నంగా ఉన్నాయని విమర్శించారు. జరుగనున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రువ్వల శ్రీను, దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి రంగస్వామి ప్రచారం

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల మండలం ఆకవీడు, అరవీటి కోట, కొత్తూరు, చొలవీడు గ్రామాల్లో గిద్దలూరు శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పగడాల పెద్ద రంగస్వామి ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

బలమైన ఆకాంక్ష, దృఢ కృషితో స్థిరపడొచ్చు

ప్రజాశక్తి-వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో బి టెక్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మెకానికల్ ఇంజినీరింగ్ విభాగ విద్యార్థులు వీడ్కోలు సభ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు శనివారం సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు బలమైన ఆకాంక్ష, దృఢ కృషితో జీవితం లో ఉన్నత స్థాయిలో అభివృద్ధి చెందవచ్చునని అన్నారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మి తులసి చావలి మాట్లాడారు. వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

టిడిపిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వైసీపీ ప్రభుత్వాన్ని కూలదోసి టిడిపిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి వైపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా అన్నారు. శనివారం ఆమె టిడిపి నాయకులతో కలిసి యర్రగొండపాలెం పట్టణంలోని చైతన్య నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ స్థితిగతులు మారాలంటే టిడిపిని గెలిపించాలని కోరారు. జరుగనున్న ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి తన తండ్రి గూడూరి ఎరిక్షన్ బాబును, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ

ప్రజల నుంచి ఓట్లు అర్థిస్తున్న చెల్సియా

కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు మంత్రూనాయక్, అడుసుమల్లి రామచంద్రయ్య, మెడబలిమి అచ్యుతరావు, నారాయణరెడ్డి, ఓర్సు వెంకటేశ్వర్లు, వేగినాటి శ్రీను, ఖాన్, డాల్డా శ్రీను, కాశయ్య, కె భాస్కర్, కిశోర్ పాల్గొన్నారు.

జగన్ కబంధ హస్తాల నుంచి..

రాష్ట్రాన్ని కాపాడుకుందాం: ఏలూరి

ప్రజాశక్తి-చిన్నగంజాం

విధ్వంస, అరాచకవాది జగన్ కబంధ హస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలుగుదేశం పర్చూరు అభ్యర్థి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం చిన్నగంజాం మండల కేంద్రంలో జనసేన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎన్నికల శంఖారావంలో భాగంగా ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. రాష్ట్రాన్ని వైసిపి పాలకులు అధోగతిపాలు చేసి, అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి వ్యక్తిగత సంపాదనకే ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడన్నారు. చేతగాని పరిపాలన వల్ల రాష్ట్రం విపరీతంగా నష్టపోయిందన్నారు. అనంతరం చిన్నగంజాం మండల కేంద్రంలోని సోపిరాల చిన్నగంజాంలలో ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రచారం జోరుగా నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వంలో అమలు చేయనున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఎమ్మెల్యే ఏలూరికి ప్రజలు పెద్ద సంఖ్యలో హారతిస్తూ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఏలూరి వెంట మహిళలు, చిన్నారులు కదం తొక్కారు. ఈ కార్యక్రమంలో మండల జనసైనికులతో పాటు చినగంజాం మండల టిడిపి అధ్యక్షులు పొద వీరయ్య, చిన్నగంజాం సర్పంచి రాయిని ఆత్మరావు, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

100 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - పొదిలి

రాజంపల్లి, కొనకలమిట్ల, పొదిలి, హనుమంతునిపాడు మండలాల్లోని ప్రభుత్వ మద్యం దుకాణాల నుండి ఇటీవల కాలంలో గ్రామాల్లోని బెల్ట్ షాపులకు మద్యం అక్రమంగా తరలిస్తున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. శుక్రవారం రాత్రి ఉన్నతాధికారుల ఆదేశాలతో పొదిలి, హనుమంతునిపాడు మండలాల్లోని ప్రభుత్వ మద్యం దుకాణాల నుండి అక్రమంగా తరలిస్తున్న 100 మద్యం బాటిళ్లను సెబ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ మద్యం షాపుల్లో పనిచేస్తున్న ముగ్గురు సిబ్బందిని, మరో ఇద్దరు గొలుసు దుకాణాల నిర్వాహకులను అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు ఎస్ఇబి ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య తెలిపారు. ప్రభుత్వ మద్యం దుకాణాల నుండి నేరుగా గొలుసు దుకాణాలకు మద్యం సరఫరా చేయడంలో సిబ్బందిని నేరుగా పట్టుకోవడం ప్రభుత్వంపై విమర్శలకు అవకాశం ఇచ్చింది.

పట్టుబడ్డ మద్యం బాటిళ్లు చూపుతున్న పోలీసు అధికారులు

మ్యానిఫెస్టోను వీక్షిస్తున్న యడం బాలాజీ

యడం బాలాజీ పర్యటన

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విడుదల చేస్తున్న మ్యానిఫెస్టోను వైసిపి అభ్యర్థి యడం బాలాజీ స్థానిక శ్రీ లక్ష్మి ప్రియాంక కళ్యాణ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసి తెరపై నాయకులతో కలిసి వీక్షించారు. ఉప సర్పంచ్ సయ్యద్ లతీఫ్, చిన్ని పూర్ణారావు, మస్తాన్‌వలి, సుబాని, ప్రసంగి, సాంబయ్య ఉన్నారు. ఆంకిరెడ్డిపాలెం, ఇడుపులపాడు గ్రామాల్లో వైసిపి పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి యడం బాలాజీ పర్యటించారు. మే 13న జరిగే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. రానున్న రోజుల్లో వైసిపిని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు నడుం కట్టాలని నాయకులు, కార్యకర్తలను కోరారు.

వైసిపి వ్యాఖ్యలకు టిడిపి ఖండన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

దళిత, గిరిజనులను చంద్రబాబు మోసం చేశాడని వైసిపి ఎస్సీ సెల్ నాయకులు దావూరి మల్లేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి సుందర్రావు ఖండించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలు, దళిత, గిరిజనుల కొరకు పుట్టినదే టిడిపి అన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్ టిడిపిని స్థాపించి దళిత, గిరిజన, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ ఐదేళ్లలో జరుగుతున్న దాడులు, మరణకాండాను ఏనాడైనా జగన్మోహన్‌రెడ్డి ఖండించారాని ప్రశ్నించారు.

పాస్టర్స్‌తో ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - వేమూరు

పాస్టర్స్ ఫెలోషిప్ ఆత్మీయ సమావేశాన్ని కొల్లూరు మండలం దూనేపూడిలో శనివారం నిర్వహించారు. సమావేశంలో టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడారు. లూథరన్ బాప్టిస్ట్ క్రీస్తు సంఘం, ఫెలోషిప్ సంఘ కాపరులు వివిధ సమస్యలపై చర్చించారు. టిడిపి అండగా ఉంటుందని ఆనందబాబు భరోసాని ఇచ్చారు. కార్యక్రమంలో హార్వెస్ట్ ఇండియా విద్యా సంస్థల ఛైర్మన్ కత్తెర సురేష్ కుమార్, జనసేన ఇన్‌ఛార్జి ఊస రాజేష్ పాల్గొన్నారు.

వైసిపితోనే అభివృద్ధి, సంక్షేమం

ప్రజాశక్తి - మేదరమెట్ల

సంక్షేమంతో కూడిన అభివృద్ధి జరగాలంటే మరల వైసిపి అధికారంలోకి రావాలని వైసిపి రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ ఎఎంసీ ఛైర్మన్ వైవి భద్రరెడ్డి అన్నారు. వైసిపి అభ్యర్థి పాణ్యం హనిమిరెడ్డిని గెలిపించాలని కోరుతూ స్థానిక గుంటూరు రోడ్డులో శనివారం ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట ఎఎంసి ఛైర్మన్ జజ్జన ఈశ్వరమ్మ ఆనందరావు, సర్పంచ్ బి ఎలిసెమ్మ, మాజీ సర్పంచ్ పెరం నాగలక్ష్మి, ఎఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ వైవి రత్నారెడ్డి, కోయ అంకారావు పాల్గొన్నారు.

టిడిపి గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి

ప్రజాశక్తి - పొదిలి

టిడిపిని అధికారంలు తీసుకురావడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఒంగోలు పార్లమెంటు టిడిపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి బంధువు బెజవాడ సురేష్‌రెడ్డి అన్నారు. స్థానిక టిడిపి నాయకులతో విశ్వనాథపురంలో నిర్మలా కాన్వెంట్ ప్రాంతంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసిపి దుర్మార్గ పాలనను ఓడించి మార్కాపురం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, ఒంగోలు ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో రాం భూపాల్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి సోదరి లక్ష్మి, మరదలు రమణ, టిడిపి పట్టణ అధ్యక్షులు మల్లా ఖుర్షిద్, శామంతిపూడి నాగేశ్వరరావు, ఎస్ఎం భాష, సయ్యద్ ఇమామ్ సాహెబ్ పాల్గొన్నారు.

అమెరికాలో విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా పంగులూరు విద్యార్థి

ప్రజాశక్తి - పంగులూరు

అమెరికాలోని ఒక యూనివర్సిటీలో జరిగిన ఇండియన్ విద్యార్థుల సంఘం ఎన్నికల్లో పంగులూరు గ్రామానికి చెందిన బాచిన రోహిత్ శ్రీసాయి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. యూనివర్సిటీ ఆఫ్ మసాయ సెట్స్ లోయల్ అమెరికాలోని మసాయసెట్స్ రాష్ట్రంలో ఉంది. అమెరికాలో ఉన్న ఈ యూనివర్సిటీకి ఇండియన్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో అధ్యక్షునిగా పోటీ చేసిన పంగు లూరు గ్రామానికి చెందిన బాచిన రోహిత్ శ్రీ సాయి అధ్యక్షునిగా ఘన విజయం సాధించారు. ఎన్నికల్లో పోలైన ఓట్లలో 75 శాతం అతనికి వచ్చినట్లు తెలిపారు. గ్రామా నికి చెందిన ప్రముఖ లాయర్ బాచిన హను మంతరావు కుమారుడు రోహిత్‌శ్రీసాయి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ అడ్వకేట్‌గా ఏపి హైకోర్టులో విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నిక పట్ల గ్రామానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు.

రోహిత్ శ్రీసాయి బాచిన

సూపర్ సిక్స్ పథకాలతో అభివృద్ధి

ప్రజాశక్తి - పిట్టలవానిపాలెం

టిడిపి, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ సతీమణి హరికుమారి మండలంలోని పిట్టలవానిపాలెం గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. బీజేపీ, జనసేన కార్యకర్తలు, అభిమానులు వెంటరాగ ప్రజల నుండి విశేష స్పందన లభించిందని హరికుమారి తెలిపారు. టిడిపి రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు లోకల్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. స్థానిక సమస్యలపై స్పందిస్తూ ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ విజయం సాధించగానే తాగునీరు, సాగునీరు, పంట కాలువల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన, వీధి దీపాలు, అధ్వాన్నంగా ఉన్న రోడ్ల మరమ్మతులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కారం చూపుతారని వేగేశన నరేంద్ర వర్మ తరపున ఆమె హామీ ఇచ్చారు.

ఎన్నికల ప్రచారంలో టిడిపి నేత హరికుమారి

హాస్య నటులకు ఘన నివాళి

ప్రజాశక్తి - అద్దంకి

ఎపిఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ప్రతిభామూర్తుల సభ స్థానిక బంగ్లా రోడ్డులోని చిన్ని శాంతయ్య, పిచ్చమ్మ సేవాసదన్‌లో శనివారం సభ నిర్వహించారు. పుట్టంరాజు శంకరరావు కళావేదికపై జరిగిన సభకు ధర్మవరపు హరిబాబు అధ్యక్షత వహిం చారు. సినీ నటులు రాజనాల కాళేశ్వరరావు, రేలంగి వెంకట రామయ్య చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు.

వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - పొదిలి

నవాబ్ మిట్ట, పడమటిపాలెం ప్రాంతాల్లో వైసిపి మార్కాపురం ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా రాంబాబు కోడలు, అన్నా కృష్ణ చైతన్య సతీమణి అన్నా అనూష శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించారు. వైసిపి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మార్కాపురం ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబును గెలిపించాలని కోరారు.

సమస్యలను పోలీసుల దృష్టికి తేవాలి

ప్రజాశక్తి - పొదిలి

గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి సమస్యలున్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్ఐ జి కోటయ్య అన్నారు. పట్టణంలోని పిచ్చిరెడ్డి కాలనీని ఆయన శనివారం సందర్శించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని అన్నారు.

సజ్జలను కలిసిన వెలుగొండయ్య మాస్టారు

ప్రజాశక్తి - పొదిలి

స్థానిక శ్రీ వివేకానంద విద్యా సంస్థల వ్యవస్థాపకులు తాళ్లపల్లి వెలిగొండయ్య తాడేపల్లిలోని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని శనివారం కలిశారు. వైసిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

యాత్ర విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - మర్రిపూడి

ఈ నెల 30న సినీ నటులు, హిందూపురం ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణ శంఖారావ యాత్ర విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య కోరారు. సభా ప్రాంగణాన్ని ఆయన స్థానిక నాయకులు కలిసి శనివారం పరిశీలించారు. టిడిపి మండల అధ్యక్షులు చెరెడ్డి నర్సారెడ్డి, తుళ్లూరి వెంకట నరసింహారావు, రేగుల వీరనారాయణ, యర్రమోతు శ్రీనివాసులు, గొంటు హనుమారెడ్డి పాల్గొన్నారు.

విత్తనాలు అందుబాటులో ఉంచాలి

ప్రజాశక్తి - పొదిలి

ఖరీఫ్ సీజన్లో రైతుల అవసరాలకు సరిపడా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచేందుకు డీలర్లు, అధికారులు సహకరించాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు సూచించారు. స్థానిక 3వ సచివాలయం ఆర్‌బికెలో సమావేశం శనివారం నిర్వహించారు. వ్యవసాయ సాంకేతిక అధికారి వివి రమేష్, శ్రీనివాసనాయక్, కె బాలజీనాయక్, కార్యక్రమంలో డీలర్స్, వ్యవసాయ అధికారులు ఎస్‌కె జైనులబ్దీన్, కె ప్రసన్నలక్ష్మి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రాంబాబు ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - తర్లుపాడు

మండలంలోని కారుమానుపల్లి గ్రామంలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన మంచిని గుర్తించాలని ప్రజలను కోరారు. వచ్చే ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. ఎపిఐఐసి ఛైర్మన్ జంకె వెంకటరెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి వెన్న హనుమారెడ్డి, తర్లపాడు జడ్పిటిసి వెన్న ఇందిరా, ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి, వైసిపి మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, యక్కంటి రాంరెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్

మేడేను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - రేపల్లె

మేడేను జయప్రదం చేసి, కార్మిక ఐక్యతను చాటాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ కోరారు. సిఐటియు పట్టణ అధ్యక్షులు జె ధర్మరాజు అధ్యక్షతన మేడే సన్నాహక సమావేశం శనివారం సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. సిఐటియు నాయకులు జె ధర్మరాజు, వాకా బుజ్జి, డి శ్రీనివాసరావు, జి వెంకటేశ్వ రరావు, యు నాంచారయ్య, ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేటి నుండి తాగునీటి సరఫరా

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలో పైప్ లైన్ల ద్వారా సరఫరా చేయబడుతున్న గుండ్లకమ్మ నీరు మున్సిపల్ ఆఫీస్ ట్యాంక్ పరిధిలో రంగు మారడంతో సరఫరా నిలిపివేసినట్లు కమిషనర్ తెలిపారు. మోటార్లు రిపేరు చేసి నీరు వదిలినప్పుడు నీరు రంగు మారే అవకాశం ఉందని తెలిపారు. పరిస్థితిని చక్కదిద్దే క్రమంలో రంగు మారే అవకాశం కలదని తెలిపారు. దీనితో మంచి నీటి పైపులైన్లకు స్వచర్ చేస్తున్నట్లు తెలిపారు. దీనివలన రేపటి నుండి యథావిధిగా గుండ్లకమ్మ నీటి సరఫరా జరుగుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

మోడల్ పోలింగ్ స్టేషన్ తనిఖీ

ప్రజాశక్తి - కొల్లూరు

డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎలక్షన్ జిల్లా నోడల్ ఆఫీసర్ వై పిచ్చిరెడ్డి కొల్లూరు గ్రామంలోని మోడల్ పోలింగ్ స్టేషను విజిట్ చేశారు. ఆయన వెంట అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ వెంకటరావు, వీఆర్ఓ, బిఎల్ఓలు ఉన్నారు.

వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నాగులపాలెంకు చెందిన 12 మంది, పోతుకట్ల గ్రామానికి చెందిన 12మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందజేశారు. అనంతరం వైసిపి పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి యడం బాలాజీని చీరాలలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మద్దతు తెలిపారు.

ఎన్నికల ప్రచారంలో దుర్గాకుమారి

అన్నా రాంబాబును గెలిపించండి

ప్రజాశక్తి - మార్కాపురం

అందరికీ మంచి చేస్తున్న వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపిగా వైసిపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని పట్టణంలోని 9వ వార్డులో వైసిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు సతీమణి దుర్గా కుమారి శనివారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి వైసిపి పథకాలను వివరించారు. వైసిపి మేనిఫెస్టో ప్రజలకు మేలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మొగల్ సిరాజ్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

పోలీసు అధికారులకు ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశం

మాట్లాడుతున్న ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా పోలీస్ శాఖ శరవేగంగా స్పందించి సమర్ధవంతంగా విధులు నిర్వహించడానికి 'సమర్థ్' మొబైల్ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. 'సమర్థ్' మొబైల్ యాప్, ఎన్నికల సన్నద్ధత, ఎన్నికల నియమావళి అతిక్రమిం చిన వారిపై నమోదు చేసిన కేసుల గురించి, గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన వారి పై ఇప్పడి వరకు నమోదు చెయ్యబడిన బైండోవర్ కేసుల గురించి, బాండ్ వైలేషన్ చేసిన వారిపై తీసుకోవలసిన చర్యల గురించి, అక్రమ రవాణాను అరికట్టడానికి తీసుకుంటున్న చర్యల గురించి ఎస్పీ శనివారం జిల్లా పోలీస్ అధికారులతో జూమ్ యాప్ ద్వారా వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఎన్నికల సమయంలో గొడవలకు పాల్పడే అవకాశం వున్న వారిని, గతంలో ఎన్నికల సమయంలో గొడవలలో పాల్గొన్నవారిని తప్పనిసరిగా బైండోవర్ చేయాలన్నారు. సార్వత్రిక ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళికి అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకునే విధంగా చర్య తీసుకోవాలన్నారు. ఎస్.ఎస్.టి బందాలు నిర్వహిస్తున్న విధులను సంబంధిత పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, డిఎస్పీ క్రైమ్ పి.జగదీష్ నాయక్ పాల్గొన్నారు.

ఏబీఆర్ కళాశాలకు అటానమస్ హోదా

ప్రజాశక్తి-రేపల్లె

రవిచంద్రకుమార్

రేపల్లె ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఢిల్లీ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి అటానమస్ హోదా లభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి. రవిచంద్రకుమార్ తెలిపారు. శనివారం కళాశాలకు లభించిన హోదాపై విలేకరులతో మాట్లాడారు. కళాశాలలో ఉన్న సౌకర్యాలను కేంద్ర బందం క్షుప్తంగా పరిశీలించి.. 2023లో న్యాక్‌లో ఏ గేడ్ హోదా కల్పించిందన్నారు. ప్రస్తుతం కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా ఇస్తున్నట్లు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయన్నారు. 2024 నుంచి 2034 వరకు పదేళ్ల పాటు స్వయం ప్రతిపత్తి హోదా కల్పించారన్నారు. కళాశాల భవనంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యాబోధన అందిస్తున్న తమ కళాశాలకు, అటానమస్ హోదాతో స్వయంగా ప్రశ్నాపత్రాలు, కొత్త పరిజ్ఞానంతో సబ్జెక్టుల్లో స్వయంగా మార్పులు చేర్పులు చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. కళాశాల ల్యాబ్‌లో అన్ని వసతులు ఉంటాయన్నారు. స్వయం ప్రతిపత్తితో అకడమిక్ సౌలభ్యం, స్థానిక అవసరాల దష్ట్యా తామే 20 శాతం సిలబస్ మార్పునకు అవకాశం, ప్రత్యేక పరీక్షల విభాగాన్ని ఏర్పాటు చేసుకొని స్వయంగా పరీక్షల నిర్వహణ మెరుగైన ఫలితాలకు ఎంతో దోహదంగా ఉంటుందని తెలిపారు. కళాశాలకు 'అటానమస్ హోదా' రావడం పట్ల కళాశాల అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రచారం చేస్తున్న బాలినేని శచీదేవి

జగన్‌తోనే ప్రజాసమస్యలు పరిష్కారం

వైసిపి ఒంగోలు అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజాసమస్యలు పరిష్కారం సాధ్యమవుతోందని ఒంగోలు ఎమ్మెల్యే, వైసిపి ఒంగోలు నియోజకవర్గ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని శచీదేవి అన్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం ఆమె గాంధీరోడ్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం అమలుచేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, ఒంగోలు నగరంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శచీదేవి మాట్లాడుతూ కులాలు, మతాలు, పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేశారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి ఓట్లు వేసి.. మరలా జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఒంగోలులో బాలినేని శ్రీనివాసరెడ్డిని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట ఒడా చైర్మన్ శింగరాజు మీనా కుమారి, నగర డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, బాలినేని శ్రీనివాసరెడ్డి సోదరి రమణమ్మ తదితరులు ఉన్నారు.

అరటిపండ్ల దుకాణాలపై దాడులు

ప్రజాశక్తి-చీరాల

అరటిపండ్ల దుకాణాదారులు హానికరమైన కెమికల్స్‌ను అరటి పండ్లు పండేలా చేస్తూ వాటిని విక్రయాలు చేస్తున్నారని, అవి ఆరోగ్యానికి ఎంతో హానికరమని ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి ప్రభాకర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని కూరగాయల మార్కెట్ సెంటర్‌లో ఉన్న అరటిపండ్ల హోల్‌సేల్ దుకాణాలపై ఏకకాలంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు చేశారు. శాంపిల్స్ పరీక్షించిన అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు. వినియోగదారులు జాగ్రత్తలు పాటించి కొనుగోలు చేయాలని లేకుంటే అనారోగ్య పాలవుతారని సూచించారు.

బాధితునికి వైద్య ఖర్చులు చెల్లించాల్సిందే..

జిల్లా వినియోగదారుల కమిషన్ తీర్పు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బీమా కంపెనీ లోపం కారణంగా బాధితుని వైద్యానికి అయిన ఖర్చులు, సేవాలోపానికి నగదు, కోర్టు ఖర్చులు చెల్లించాలని ప్రకాశం జిల్లా వినియోగదారుల కమిషన్ శనివారం తీర్పు ఇచ్చింది. ఒంగోలు నగరం జయప్రకాష్ కాలనీకి చెందిన పోతు రాజు మాధవి కుమారి తనకు, తన కుటుంబానికి వైద్య బీమా పథకంలో మణిపాల్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ 2 లక్షల వరకు వైద్య ఖర్చులు భరించే విధంగా 2021లో ఆ కంపెనీకి రూ.963లు ప్రీమియం చెల్లించి పాలసీ పొందారు. అనారోగ్య కారణాలతో సురక్ష హాస్పిటల్‌లో చేసి సుమారు 1,80,000లు ఖర్చు పెట్టి పాలసీ కంపెనీకి క్లెయిమ్ ఫారమ్స్ పంపించగా సరైన కారణం లేకుండా క్లెయిమ్‌ను నిరాకరించారు. దీంతో బాధితులు ప్రకాశం జిల్లా వినియోగదారుల కమిషన్‌లో కేసు దాఖలు చేశారు. కమిషన్ సభ్యులు కేసు పూర్వాపరాలు, రికార్డులను పరిశీలించి బీమా కంపెనీ వారి సేవలో లోపాలున్నట్లు నిర్ధారించారు. ఫిర్యాదుదారుని వైద్యానికి అయిన ఖర్చుల మొత్తాన్ని.. సేవా లోపానికి రూ.10 వేలు, కోర్టు ఖర్చులకు మరో రూ.5 వేలు ఆరు వారాలలో చెల్లించాలని ప్రకాశం జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యులు డి.శ్రీదేవి, వై.సుందరరావు, డాక్టర్ ఎస్ఏ సమీరా తీర్పును వెలువరించారు.

మాట్లాడుతున్న ఎం.ఎం.కొండయ్య

సమిష్టిగా పనిచేసి ....

టిడిపి జెండా ఎగరేద్దాం

తెలుగుదేశం చీరాల అభ్యర్థి ఎంఎం కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

టిడిపి అభ్యర్థిగా సరిపోనని, నామినేషన్ ర్యాలీ కూడా చేయలేనని ఎద్దేవా చేస్తున్న కరణంను ఓడించి నియోజకవర్గం నుండి పంపిద్దామని టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. కూటమి నాయకులందరం సమిష్టిగా కషిచేసి అందరినీ కలుపుకుంటూ పార్టీని గెలిపించుకుందామని అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక రోటరీ కమిటీ హాల్లో కూటమి నాయకులు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి నాయకులలో కొంతమంది మధ్య కాస్త సమన్వయం లోపించటం వాస్తవమేనని, అయితే ఎలాంటి అపోహలు లేకుండా ఐక్యంగా పనిచేసి రానున్న ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకునేందుకు కలసికట్టుగా పనిచేద్దామని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు సజ్జా హేమలత, రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమా మహేశ్వరరావు, రమ్య,మువ్వల వెంకటరమణ, బండారుపల్లి హేమంత్ కుమార్, నాసిక మణికుమార్, కాకర్ల వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు మామిడాల శ్రీనివాసరావు, కారంపూడి పద్మిని పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దామచర్ల గెలుపునకు సహకరించండి

30వ డివిజన్‌లో టిడిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

టిడిపి-బిజెపి-జనసేన కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన రావు గెలుపుకు ప్రజలు సహకరించాలని పలువురు టిడిపి నాయకులు కోరారు. 30వ డివిజన్ 191 బూత్ పరిధిలో శనివారం సాయంత్రం డివిజన్ అద్యక్షులు నత్తల కనకారావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. బూత్ పరిధిలో ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ చంద్రబాబు నాయుడు మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ గత టిడిపి హయాంలో ఒంగోలు నగరం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాలెంపాటి కష్ణారావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ దాయినేని ధర్మ, బిజెపి నాయకులు అజయ్, 30 వ డివిజన్ అధ్యక్షులు నత్తల కనకారావు, 191 బూత్ ఇన్‌ఛార్జి కొమ్ము సురేష్, రాజేష్, ప్రదీప్, టిడిపి- బిజెపి-జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే మాదిగల అభివృద్ధి

ఏలూరికి మద్దతు తెలిపిన ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

టిడిపి-జనసేన-బిజెపి కూటమి ప్రభుత్వంతోనే మాదిగలు అభివద్ధి చెందుతారని బాపట్ల జిల్లా ఎంఎస్పీ అధ్యక్షులు బుడంగుంట్ల లక్ష్మీనరసయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షులు దుడ్డు వందనం తెలిపారు. త్వరలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో ఎన్డీఏ కూటమికి పూర్తి మద్దతు తెలపాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు బాపట్ల టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు,పర్చూరు ఎమ్మెల్లే ప్రజాకూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావును శనివారం ఇసుకదర్శి లోని క్యాంపు కార్యాలయంలో కలిసిన ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని నియోజకవర్గంలోని మాదిగలంతా టిడిపిని బలపరిచి ప్రజాకూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు గెలుపునకి కషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి బాపట్ల పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బేతపూడి సురేష్,జిల్లా నాయకులు జంధ్రాజుపల్లి సుబ్బారావు, పల్లె పోగు నాని, తాళ్లూరి బెన్నియ్య, గానుగపాటి సురేంద్ర, ఉసురుపాటి సురేష్, మంద కిషోర్,నేలపాటి బాబు పాల్గొన్నారు.

ముస్లిం మహిళలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఏలూరి

టిడిపిలో కొనసాగుతున్న చేరికలు

వైసిపి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ.. తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివద్ధి సంక్షేమాన్ని కొనసాగించడానికి తెలుగుదేశంలోకి రావాలని ఏలూరి సాంబశివరావు ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. శనివారం ఇంకొల్లు మండలం నుండి పలువురు ముస్లిం మహిళలు ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు.